"మధురమైన పిల్లలూ - మీరు తండ్రి ఒడిలోకి వచ్చినప్పుడు ఇక ఈ ప్రపంచమే అంతమైపోతుంది, మీ మరుసటి జన్మ కొత్త ప్రపంచంలో జరుగుతుంది, అందుకే మీరు మరణించినట్లయితే మీకు సంబంధించినంత వరకు ప్రపంచమంతా మరణించినట్లే అన్న నానుడి ఉంది"

ప్రశ్న:- ఏ ఒక్క ఆచారము ఆధారముగా తండ్రి అవతరణను నిరూపించవచ్చు?

జవాబు:- భారత్ లో ప్రతి సంవత్సరము పితృలకు తినిపించే ఆచారము కొనసాగుతూ వస్తుంది, ఎవరో ఒక బ్రాహ్మణునిలోకి ఆత్మను పిలుస్తారు, ఆ ఆత్మతో మాట్లాడుతారు, తన ఆశ ఏమిటో అడుగుతారు. ఇప్పుడు శరీరమైతే రాదు, ఆత్మయే వస్తుంది. ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది. ఏ విధంగా ఆత్మ ప్రవేశిస్తుందో అదే విధంగా పరమాత్ముని అవతరణ కూడా జరుగుతుంది, ఈ విషయాన్ని పిల్లలైన మీరు నిరూపించి అర్థం చేయించవచ్చు.

పాట:- నీ దారిలోనే మరణించాలి... (మర్నా తేరీ గలీ మే...)

ఓం శాంతి. ఇది కూడా ఈ సమయపు గాయనమే, ఇదే మళ్ళీ భక్తి మార్గంలో కొనసాగుతూ వస్తుంది. ఈ సమయంలో ఎప్పుడైతే మీరు తండ్రి వద్ద జీవిస్తూనే మరణిస్తారో, అప్పుడు తప్పకుండా మొత్తం ప్రపంచమంతా అంతమైపోతుంది. అజ్ఞాన కాలంలో మనుష్యులు మరణిస్తే ఇదే ప్రపంచంలో జన్మ తీసుకుంటారు. ప్రపంచం ఇదే ఉంటుంది. మీరు మరణిస్తే మీకు సంబంధించినంత వరకు ప్రపంచము మరణించినట్లే అని నానుడి ఉంది. కానీ అక్కడ వారు మరణించడం ద్వారా ప్రపంచపు వినాశనమైతే జరగదు. ఇదే ప్రపంచములో మళ్ళీ జన్మ తీసుకోవలసి ఉంటుంది. మీరు మరణిస్తే ఈ ప్రపంచము కూడా అంతమైపోతుంది. మనము మళ్ళీ కొత్త ప్రపంచములోకి వస్తామని మీకు తెలుసు. ఇది కేవలం బ్రాహ్మణులైన మీకు మాత్రమే తెలుసు. ఈశ్వరుని పిల్లలుగా అవ్వడంతో మనకు సత్యయుగ జన్మ సిద్ధ అధికారం లభిస్తుంది, స్వర్గ రాజ్యాధికారం లభిస్తుంది. నరకము అంతమైపోతుంది. ఇందులో శ్రమ ఏమీ లేదు. కేవలం తండ్రిని స్మృతి చేయాలి. మనుష్యులు ఎవరైనా మరణించినప్పుడు రామ, రామ అని అనమంటారు. చివరిలో పైకి ఎత్తే సమయంలో రామ నామము సత్యమైనది అని అంటారు. ఈ విధంగా భగవంతుడినే అంటారు. రామ నామము సత్యమైనది అనగా పరమపిత పరమాత్మ ఎవరైతే సత్యమో, వారి పేరునే తీసుకోవాలి అని అర్థము. మాలను కూడా రామ, రామ అంటూ స్మరిస్తారు. ఈ రామ నామాన్ని ఎలా స్మరిస్తారంటే, ఏదో వాయిద్యం మోగుతున్నట్లుగా ఉంటుంది. పిల్లలైన మీకు తండ్రి అర్థం చేయిస్తారు, మీరు ఏ శబ్దాన్ని చేయకూడదు, కేవలం బుద్ధి ద్వారా స్మృతి చేయాలి. జీవిస్తూనే ఈశ్వరుని ఒడిలోకి రావడం ద్వారా ఈ దుఃఖము రూపీ ప్రపంచము అంతమైపోతుంది అని మీకు తెలుసు. బాబా, మేము మీ కంఠహారంగా అవుతాము. రుద్ర మాల అని అంటూ ఉంటారు కూడా. రామ మాల అని అనరు. మీరు రుద్ర మాలలో కూర్చబడేందుకు ఈ రుద్ర జ్ఞాన యజ్ఞంలో కల్పపూర్వం వలె కూర్చున్నారు. మేము ఈశ్వరుడైన తండ్రి యొక్క కంఠహారములో కూర్చబడతాము అని ఈ విధముగా భావించే సత్సంగము ఇంకేదీ ఉండదు. తండ్రి నుండైతే తప్పకుండా వారసత్వం లభిస్తుంది. తండ్రి అని ఎవరు అంటారు? ఆత్మ. ఆత్మలోనే బుద్ధి ఉంది కదా. బుద్ధి అర్థం చేసుకుంటుంది, ఆ తర్వాత అంటుంది. మొదట సంకల్పము వస్తుంది, ఆ తర్వాత కర్మేంద్రియాలతో అనడం జరుగుతుంది. తప్పకుండా మనము బాబాకు చెందినవారిగా అయ్యాము, బాబాకు చెందినవారిగానే ఉంటాము. ఈ అంతిమ జన్మలో గాడ్ ఫాదర్ అని అంటారు కదా. కావున ఇలా అడగండి, మీలో గాడ్ ఫాదర్ గురించిన జ్ఞానముందా? అప్పుడు వారు, గాడ్ అయితే సర్వవ్యాపి అని అంటారు. మీరు చెప్పండి - మీ ఆత్మ పరమపిత అని అంటుంది, మరి పిత సర్వవ్యాపి ఎలా అవుతారు? పిల్లలలోకి తండ్రి వచ్చేసారా ఏమిటి? తండ్రిని సర్వవ్యాపి అని అనడం పూర్తిగా తప్పు. ఈ విషయాలను బాగా అర్థం చేసుకొని, ఆ తర్వాత అర్థం చేయించాలి.

రుద్ర జ్ఞాన యజ్ఞము ప్రసిద్ధమైనది. రుద్రుడు నిరాకారుడు. శ్రీకృష్ణుడు సాకారుడు. చివరికి భగవంతుడు అని ఎవరిని అనాలి? శ్రీకృష్ణుడినైతే అనలేరు. మనుష్యులు చాలా భోళాగా ఉంటారు. భగవంతుడు సర్వవ్యాపి అని అనేస్తారు. తండ్రి అయితే తమ ఇంటిలోనే ఉంటారు, ఇంకెక్కడ ఉంటారు? ఇప్పుడు తండ్రి ఈ అనంతమైన ఇంటిలోకి వచ్చి ఉన్నారు. ఇక్కడ విరాజమానమై ఉన్నారు. వారు అంటారు, నేను వీరిలోకి ప్రవేశించాను. ఏ విధంగా బ్రాహ్మణులలోకి పితృలను పిలుస్తారు. ఉదాహరణకు ఎవరైనా తమ తండ్రి విషయంలో పితృలకు తినిపించినట్లయితే, ఆత్మ అంటుంది - నేను ఇతనిలోకి వచ్చి ఉన్నాను, నేను ఇతనిలోకి ప్రవేశించాను, ఏమైనా అడగాలనుకుంటే అడగండి. ఇంతకుముందు

పిత్రులను పిలిచే ఆచారము ఎంతగానో ఉండేది. పిత్రులు అంటే ఆత్మయే కదా. పిత్రులకు అనగా ఆత్మకు తినిపించడం జరుగుతుంది. ఈ రోజు మా తాతగారి తద్దినము, ఈ రోజు ఫలానావారి తద్దినము అని అంటారు. కావున ఆత్మను పిలవడం జరుగుతుంది, తినిపించడం జరుగుతుంది. ఎవరికైనా తన భార్య పట్ల ప్రేమ ఉండి, ఆమె శరీరాన్ని వదిలేస్తే ఆమె ఆత్మను పిలుస్తారు, నేను నీకు వజ్రపు ముక్కు పుడకను ఇస్తానని మాట ఇచ్చాను అని అంటారు. కావున బ్రాహ్మణుడిని పిలిచి అతనికి వజ్రపు ముక్కు పుడకను ధరింపజేస్తారు. పిలిచింది ఆత్మను, శరీరము ఏమైనా వస్తుందా. ఈ ఆచారము భారత్ లోనే ఉంది. ఏ విధముగా మీరు సూక్ష్మవతనములోకి వెళ్తారు, ఎవరైనా మరణిస్తే వారి భోగ్ పెట్టినప్పుడు సూక్ష్మవతనములోకి ఆ ఆత్మ వస్తుంది. ఇవన్నీ పూర్తిగా కొత్త విషయాలు. ఎప్పటివరకైతే వీటిని బాగా అర్థం చేసుకోరో, అప్పటివరకూ వీరు ఏం చేస్తున్నారు అని మనుష్యులకు సంశయం కలుగుతూ ఉంటుంది. బ్రాహ్మణుల ఆచార-వ్యవహారాలు ఎలా ఉన్నాయో చూడండి! అన్ని మందిరాలు మొదలైనవాటిలో భోగ్ పెడతారు. పిత్రులకు భోగ్ పెడతారు. గురునానక్ ఆత్మకు భోగ్ పెడతారు, ఇప్పుడు వారు ఎక్కడ ఉన్నారు? ఇది తెలుసుకోలేరు. మీకు తెలుసు, ఎవరైతే ధర్మ స్థాపన చేసారో, వారంతా ఇక్కడే ఉన్నారు. ఏ విధముగా బాబా - నేను బ్రాహ్మణ ధర్మాన్ని స్థాపన చేస్తాను అని అంటారు. వారు పతిత-పావనుడు. పావన ఆత్మయే వచ్చి ధర్మ స్థాపన చేస్తుంది. కానీ సతోప్రధాన ఆత్మ మళ్ళీ సతో, రజో, తమోలలోకి రావలసిందే. ఈ సమయంలో ఆత్మలందరూ శ్మశానగ్రస్థులుగా ఉన్నారు. బాబా పతిత-పావనుడు. వారు ఎప్పుడూ శ్మశానగ్రస్థులుగా అవ్వరు. మనుష్యులను పతిత-పావనులు అని అనరు. పతిత-పావనుడు అనగా మొత్తం ప్రపంచమంతటికీ పతిత-పావనుడు. పతిత ప్రపంచాన్ని పావనముగా తయారుచేసేవారు ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ కారు. వారంతా తమ-తమ ధర్మాలను స్థాపన చేసుకునేందుకు వస్తారు. క్రిస్టియన్ ధర్మపు వంశమంతా అక్కడ ఉంది. మొదట క్రైస్టు వచ్చారు, ఆ తర్వాత వారి వెనుక మిగిలినవారంతా వస్తూ ఉంటారు, వృద్ధిని పొందుతూ ఉంటారు. అతనేమీ పతితులను పావనంగా చేయరు. నంబరువారుగా వారి సంఖ్య వస్తుంది. ఎప్పుడైతే అందరూ శ్మశానగ్రస్థులుగా అయిపోతారో, పతిత-పావనుడు ఆ సమయంలోనే కావాలి. అందరినీ పావనంగా తయారుచేసేవరు వారొక్కరే.

తప్పకుండా ఈ సమయంలో మొత్తం ప్రపంచమంతా శిథిలావస్థలో ఉందని మీరు అర్థం చేసుకున్నారు. మర్రి వృక్షపు ఉదాహరణను ఇస్తారు, అది చాలా పెద్ద వృక్షము, దాని కాండము కుళ్ళిపోయింది, మిగిలిన శాఖోపశాఖలపై మొత్తమంతా నిలబడి ఉంది. ఇది కూడా వృక్షమే. దేవీ-దేవతా ధర్మపు పునాది ఏదైతే ఉందో, దాని కాండము పూర్తిగా కట్ అయిపోయింది. మిగిలినదంతా ఉంది. బీజము ఉన్నట్లయితే మళ్ళీ స్థాపన చేయవచ్చు కదా. తండ్రి అంటారు, నేను మళ్ళీ వచ్చి స్థాపన చేయిస్తాను. బ్రహ్మ ద్వారా స్థాపన, శంకరుని ద్వారా వినాశనము. తప్పకుండా అనేక ధర్మాల వినాశనం జరిగింది. మహాభారత యుద్ధము సమయములో ఎవరైతే రాజయోగాన్ని నేర్చుకున్నారో, వారి రాజధాని స్థాపన అయ్యింది. ఇప్పుడు మనం తండ్రి వద్దకు వెళ్తామని, మళ్ళీ కొత్త ప్రపంచములోకి వస్తామని మీకు తెలుసు. తర్వాత వృక్షము వృద్ధి చెందుతూ ఉంటుంది. దేవీ-దేవతా ధర్మము ఏదైతే ఉండేదో, అది కనుమరుగైపోయింది. తండ్రి అంటారు, నేను మళ్ళీ వచ్చి ఆది సనాతన దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తాను. ఏ భారత్ అయితే ఉన్నతోన్నతముగా ఉండేదో, దానికి ఇప్పుడు గ్రహణం పట్టింది. కామ చితిపై కూర్చోవడం ద్వారా ఈ సమయంలో మీ ఆత్మ నల్లగా అయిపోయింది. ఇప్పుడు మళ్ళీ మీరు జ్ఞాన చితిపై కూర్చొని తెల్లగా అవుతారు. మీరు ఎవరైతే నల్లగా అయిపోయారో, అలా నల్లగా అయిపోయినవారిని సుందరముగా, తెల్లగా తయారుచేసేవారు పరమపిత పరమాత్మ. వారి శ్రీమతము లభిస్తుంది. పరమపిత పరమాత్ముని ఆత్మ సదా పవిత్రముగా, తెల్లగా ఉంటుంది. ఆత్మలోనే మాలిన్యము కలుస్తుంది (బంగారము యొక్క ఉదాహరణ). ఈ పాత ప్రపంచపు వినాశనము జరగనున్నదని, అందరి మృత్యువు జరగనున్నదని ఇప్పుడు మీకు తెలుసు. అప్పుడు మీకు రామ నామాన్ని జపించమని చెప్పేవారు ఎవరూ ఉండరు. ఇప్పుడు చూడండి, నెహ్రూ మరణించినప్పుడు అతని బూడిదను అన్నిచోట్లా వేసారు. మంచి ఎరువు లభిస్తుంది అని భావించారు. వృక్షానికి పురుగులు మొదలైనవి పట్టినప్పుడు దానికి బూడిదను పూస్తారు. ఇప్పుడు ఈ మొత్తం పృథ్వికి ఎంతటి బూడిద లభిస్తుంది. గొప్ప-గొప్ప సన్యాసులు, మహాత్ములు మరణించినప్పుడు వారి బూడిదను అలా వేయరు. అందరికన్నా ఉత్తములు సన్యాసులు. ఇప్పుడిక ఎంతమంది మరణిస్తారు! ఎంత ఎరువు లభిస్తుంది! మరి సృష్టి ఫస్ట్ క్లాస్ అయిన ధాన్యము మొదలైనవాటిని ఎందుకు ఇవ్వదు. సత్యయుగములో అంతా పచ్చపచ్చని పంటలు ఉంటాయి. ఈ సృష్టిని కొత్తగా తయారుచేయడంలో సమయం పడుతుంది. మీరు సూక్ష్మవతనములోకి వెళ్తారు, ఎన్ని పెద్ద-పెద్ద ఫలాలను మీకు చూపిస్తారు, శూబీ రసాన్ని తాగిస్తారు. మీరు ఆలోచించండి - ఎంతటి ఎరువు లభిస్తుంది! అది కూడా విశేషంగా భారత్ కు. అక్కడ కొత్త ప్రపంచము కొరకు ఎన్ని మంచి-మంచి వస్తువులు వెలువడుతాయి. ఎరువు పడడంతో మొత్తం ప్రపంచమంతా కొత్తగా అయిపోతుంది.

సూక్ష్మవతనములో వైకుంఠపు శూభీ రసాన్ని మీకు తాగిస్తారు. తోటలు మొదలైనవాటి సాక్షాత్కారాన్ని చేయిస్తారు. పిల్లలు సాక్షాత్కారము పొందారు. శూభీ రసాన్ని తాగి వస్తారు. యువరాజులు, యువరాణులు తోటల నుండి ఫలాలను తీసుకువచ్చేవారు. ఇప్పుడు సూక్ష్మవతనములోనైతే తోటలు ఉండవు. తప్పకుండా వైకుంఠములోకి వెళ్ళి ఉంటారు. ఒక్కొక్కరికి సాక్షాత్కారం చేయించరు. ఎవరైతే నిమిత్తముగా అవుతారో, వారికి సాక్షాత్కారం చేయిస్తారు. ఒకవేళ మీరు స్మృతిలో ఉన్నట్లయితే, బాబాకు పిల్లలుగా అయి ఉన్నట్లయితే, చివరిలో మీకు కూడా సాక్షాత్కారం జరగవచ్చు. ఇక్కడ మొదట గోశాల తయారవ్వవలసి ఉంది, భట్టీలో పరిపక్వమవ్వవలసి ఉంది, కావున ఎంతోమంది వచ్చేసారు.

పిల్లలకు అర్థం చేయించడం జరిగింది, కేవలం ఎవరికైనా లిటరేచర్ ను ఇవ్వడం ద్వారా వారు అర్థం చేసుకోలేరు. అర్థం చేయించే టీచర్ తప్పకుండా కావాలి. టీచర్ క్షణములో అర్థం చేయిస్తారు - వీరు మీ తండ్రి, వీరు తాతగారు, ఈ అనంతమైన తండ్రి స్వర్గ రచయిత. కేవలం ఎవరికైనా లిటరేచర్ ను ఇచ్చినట్లయితే, వారు దానిని చూసి పారేస్తారు, ఏమీ అర్థం చేసుకోరు. తండ్రి వచ్చారు అని ఈ మాత్రమైతే తప్పకుండా అర్థం చేయించాలి. ఈ దండోరాను వేయించడం మీ బాధ్యత. తప్పకుండా యాదవులు-కౌరవులు కూడా ఉన్నారు, మహాభారీ యుద్ధము కూడా ఎదురుగా ఉంది. తప్పకుండా రాజయోగాన్ని నేర్పించేవారు కూడా ఉంటారు. తప్పకుండా స్వర్గ స్థాపన కూడా జరుగుతుంది. ఏక ధర్మ స్థాపన, అనేక ధర్మాల వినాశనము జరుగుతుంది. మనం నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతామని మీకు తెలుసు. ఇదే మన లక్ష్యము, ఉద్దేశ్యము. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయము పట్టదు. దేవతలు అని కేవలం సూర్యవంశీయులనే అంటారు. చంద్రవంశీయులను క్షత్రియులు అని అంటారు. మొదటైతే దేవతలుగా అవ్వాలి కదా. ఫెయిల్ అయితే క్షత్రియులుగా అవుతారు. కావున మధురాతి మధురమైన, చాలాకాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలు అని తండ్రి అంటారు. చాలాకాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలు ఎంతమంది ఉన్నారు! చూడండి, ఎవరి బిడ్డ అయినా తప్పిపోతే, 6-8 మాసాల తర్వాత వచ్చి కలిస్తే తానెంత ప్రేమగా వచ్చి కలుసుకుంటారు! ఆ తండ్రికి ఎంత సంతోషము కలుగుతుంది! ఈ తండ్రి కూడా అంటారు - ప్రియమైన, చాలాకాలం తర్వాత కలిసిన పిల్లలూ, మీరు 5000 సంవత్సరాల తర్వాత వచ్చి కలుసుకున్నారు. ప్రియమైన పిల్లలూ, మీరు తప్పిపోయారు, ఇప్పుడు మళ్ళీ అనంతమైన వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చి కలుసుకున్నారు. దైవీ విశ్వ రాజ్యాధికారము మీ ఈశ్వరీయ జన్మ సిద్ధ అధికారము. బాబా మీకు అనంతమైన రాజ్యాధికారాన్ని ఇవ్వడానికి వచ్చారు. వీరు హెవెన్లీ గాడ్ ఫాదర్. వీరు అంటారు, నేను పిల్లలైన మీ కొరకు ఎంత పెద్ద కానుకను తీసుకువచ్చాను! కానీ అంతటి అర్హులుగా అవ్వాలి, శ్రీమతముపై నడవాలి. మమ్మా, బాబా అని అంటూ మళ్ళీ ఒకవేళ మర్చిపోతే లేక వదిలి వెళ్ళిపోతే మెడలోని హారంగా అవ్వరు. పిల్లలను ఎంతగా ప్రేమించడం జరుగుతుంది! తండ్రి పిల్లలను తన తలపై కూర్చోబెట్టుకుంటారు. అనంతమైన తండ్రికి ఎంతమంది పిల్లలు ఉన్నారు. బాబా ఎంత ఉన్నతముగా శిరస్సు పైకి ఎక్కించుకుంటారు! ఎవరైతే పాదాలపై పడి ఉన్నారో, వారిని తమ శిరస్సుపైకి ఎక్కించుకుంటారు. కావున ఎంత సంతోషంగా ఉండాలి! మరియు శ్రీమతముపై నడవాలి. ఒక్కరి శ్రీమతముపైనే నడవాలి. మీ మన్మతముపై నడిచినట్లయితే మరణిస్తారు. శ్రీమతముపై నడిచినట్లయితే శ్రేష్ఠాతి-శ్రేష్ఠమైన మనుష్యులుగా అనగా దేవతలుగా అవుతారు. బాబా అడుగుతారు కదా - మీరు ఎన్నో నంబరులో పాస్ అవుతారు? తండ్రి కూడా - సూర్యవంశీయులుగా అవ్వండి అని చెప్తారు. కావున మమ్మా, బాబాను ఫాలో చేయవలసి ఉంటుంది. తమ సమానముగా స్వదర్శన చక్రధారులుగా తయారుచేయాలి. శివబాబా ముందుకు తీసుకువచ్చినప్పుడు బాబా అడుగుతారు - మీరు ఎంతమందిని మీ సమానముగా తయారుచేస్తారు? ఇవి ఎంత ఆనందదాయకమైన విషయాలు. వీటిని మీరే అర్థం చేసుకోగలరు, కొత్తవారు ఎవరూ ఇది మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యే కాలేజి అని ఏమాత్రమూ అర్థం చేసుకోలేరు. కొందరికి ఏడు రోజుల్లో చాలా మంచి రంగు అంటుకుంటుంది, కొందరికి ఏమాత్రమూ అంటుకోదు, ఎంతో కష్టపడవలసి ఉంటుంది. పిల్లలకు అర్థం చేయించిన మొట్టమొదటి విషయమేమిటంటే - మొదట అందరినీ అడగండి, మీకు అనంతమైన తండ్రి గురించి తెలుసా? వారు అంటారు, తెలుసు, వారు నాలోనూ ఉన్నారు, వారు సర్వవ్యాపి. ఇక అలాంటప్పుడు ఇంకేమీ అడగవలసిన అవసరం లేదు. వారిని తండ్రి అని అంటున్నప్పుడు ఆ తండ్రి మీలోనూ, నాలోనూ ఎలా ఉండగలరు? తండ్రి నుండైతే వారసత్వాన్ని తీసుకోవడం జరుగుతుంది. కావున మొట్టమొదట భగవంతుని గురించి అర్థం చేయించండి.

''చాలాకాలం దూరమై తర్వాత కలిసిన నా పిల్లలూ'' - అని తండ్రి అంటారు. ఈ విధంగా ఇంకే సాధు-సన్యాసులూ అనలేరు. మనం తప్పకుండా శివబాబాకు చాలాకాలం తర్వాత కలిసిన పిల్లలమని, 5000 సంవత్సరాల తర్వాత స్వర్గ వారసత్వాన్ని తీసుకునేందుకు మళ్ళీ వచ్చి కలుసుకున్నామని మీకు తెలుసు. మనమే స్వర్గాధిపతులుగా

ఉండేవారమని, మళ్ళీ మనమే అలా అవుతామని మీకు తెలుసు. స్వర్గములోకి తప్పకుండా వెళ్ళాలి. ఆపై పురుషార్థనుసారముగా ఉన్నత పదవిని పొందాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మాతా-పితలను ఫాలో చేసి తమ సమానంగా తయారుచేసే సేవను చేయాలి. స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి మరియు తయారుచేయాలి.

2. తండ్రి కంఠహారముగా అయ్యేందుకు బుద్ధి ద్వారా తండ్రిని స్మృతి చేయాలి, శబ్దం చేయకూడదు. స్మృతి యొక్క ధునిలోనే (ధ్యాసలోనే) ఉండాలి.

వరదానము:- దేహాభిమానము యొక్క త్యాగము ద్వారా సదా స్వమానములో స్థితులై ఉండే గౌరవనీయులుగా కండి

ఏ పిల్లలైతే ఈ ఒక్క జన్మలో దేహాభిమానాన్ని త్యాగము చేసి స్వమానంలో స్థితులై ఉంటారో, వారికి ఈ త్యాగానికి ప్రతిఫలంగా భాగ్యవిధాత తండ్రి ద్వారా మొత్తం కల్పం కొరకు గౌరవనీయులుగా అయ్యే భాగ్యము ప్రాప్తిస్తుంది. అర్ధకల్పము ప్రజల ద్వారా గౌరవము ప్రాప్తిస్తుంది, అర్ధకల్పము భక్తుల ద్వారా గౌరవాన్ని పొందుతారు మరియు ఈ సమయంలో సంగమంలో స్వయంగా భగవంతుడే తమ స్వమానధారులైన పిల్లలకు గౌరవాన్ని ఇస్తారు. స్వమానము మరియు గౌరవము, రెండింటికీ పరస్పరంలో ఎంతో లోతైన సంబంధము ఉంది.

స్లోగన్:- ప్రతి అడుగులోనూ తండ్రి మరియు బ్రాహ్మణ పరివారం యొక్క దీవెనలను తీసుకుంటూ ఉన్నట్లయితే సదా ముందుకు వెళ్తూ ఉంటారు.